సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
ఆదివారం12 మే 2024 పేజీలు 8

# ప్రచారం బంద్.....పల్లెలు ప్రశాంతం

**-మూగబోయిన మైకులు -వైన్ షాపు ల వైపు పరుగులు**
**-నగదు పంపిణీ లో నేతలు**

నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )

**విమర్శల జడివాన, నీవు దొంగవు అంటే నీవు దొంగవు అనే రాజకీయ విమర్శలు, వలస పక్షుల దొంగలాటలతో తడిసిన రాజకీయ క్రీడ నిన్నటితో ముగిసింది. ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం తో ముగియడం తో జిల్లా లోని ప్రజల చెవులు మారు మోగిస్తున్న మైకులు మూతపడి పల్లెలు ప్రశాంతం గా మారిపోయాయి.**



నెల్లూరు జిల్లా లో ఎన్నికల ప్రచార హెూరు గత రెండు నెలలుగా మారుమోగి పోయింది. రాజకీయ నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజల చెవులు మారు మోగి పోయాయి. తాము ఇది చేస్తున్నాము, తాము ఇది ఇస్తామంటూ వాగ్దానాలు కురిపించారు. ఎన్నికల సమరం శనివారం సాయంత్రం తో ఎన్నిక ల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నిక ల ప్రచారం తో పాటు ఎన్నికల ప్రచారం చేసే ప్రచార వాహనాలు మైకులు సైతం బంద్ కావడం తో పల్లెల్లో ప్రశాంతత వాతావరణం నెల కొంది.

**డబ్బుల పంపిణీ పూర్తి.....**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో ని అన్నీ నియోజకవర్గాలలో శనివారం సాయంత్రం కు తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీ లు ఓటర్ల కు నోట్లు పంపిణీ పూర్తి చేశారు. జిల్లా లోని అన్నీ నియోజకవర్గాలలో రెండు పార్టీ లు గుట్టు గా రెండు వేల రూపాయలకు పైగా పంపిణీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా లోని రెండు, మూడు నియోజకవర్గాలలో తప్పా ఎక్కడా మద్యం పంపిణీ జరగకుండా చేయడం లో ఎన్నికల కమిషన్ విజయం సాధించిందనే విషయం చెప్పక తప్పదు.

**వైన్ షాపు ల వైపు పరుగులు......**

శనివారం సాయంత్రం తో ఎన్నికల ప్రచారం ముగించడం తో పాటు వైన్ షాపు లు కూడా సీజ్ చేశారు. ఇది ముందే తెలిసిన జిల్లా మద్యపాన ప్రియులు శనివారం ఉదయం వైన్ షాపు లు తీసే 11గంటలకు ముందు నుంచే క్యూ లు కట్టారు. దీంతో వైన్ షాపు లు తెరిచిన రెండు, మూడు గంటల లోనే తమ టార్గెట్ అయి పోయిందని షాపు లు మూసి వేశారు. దీంతో మందు ప్రియులు ధర ఎక్కువ అని తెలిసి బార్ ల వైపు పరుగులు తీశారు. తమకు ఇచ్చిన ఓటు డబ్బులు మందు అధిక ధరలకు సరిపోయిందని మందు బాబులు ఆవేదన చెందుతున్నారు.

## రేపటి పోలింగ్ కు పక్కా ఏర్పాట్లు



**-ఓటర్లకు సహాయం అందించేందుకు**
**-ఓటరు అసిస్టెంట్ బూత్‌ల ఏర్పాటు**
**-నెల్లూరు రూరల్, సిటీలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**
**-డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఏర్పాట్లు పరిశీలన**

నెల్లూరు, (మేజర్ న్యూస్) 2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న జిల్లావ్యాప్తంగా జరగనన్ను పోలింగ్ జరుగుతున్న సమయంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటరు అసిస్టెంట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం నెల్లూరు సిటీ, రూరల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. తొలుత నెల్లూరు

మిగతా 2లో

## భయాందోళనలకు గురికాకుండా..
## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

**- జిల్లా ఎస్పీ హఫీజ్**



నెల్లూరు క్రైం ( మేజర్ న్యూస్) ఎటువంటి భయాందోళనకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హఫీజ్ విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలలో కేంద్ర సాయుధబలగాలు , స్థానిక పోలీస్ అధికారులు , సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్(పోలీసు కవాతు) నిర్వహించడం జరిగిందన్నారు.ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా మరియు ఓటర్లకు ధైర్యం, చైతన్యవంతులను చేయుటకు నెల్లూరు పోలీసుల ఫ్లాగ్ మార్చ్ చూస్తున్నామన్నారు.ఇళ్లలోని విడవలూరు, ముత్తుకూరు, దర్గామిట్ట, దగదర్తి, వింజమూరు స్టేషన్ ల పరిధిలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించి ప్రజల్లో ఉన్న భయాందోళన ను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియో గించుకోవా లని అవగాహన పరచడంతో పాటు ప్రజలం దరూ ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దన్నారు.




# నెల్లూరు నియోజకవర్గం

## రేపటి పోలింగ్ కు పక్కా ఏర్పాట్లు



నగరంలోని డికెడబ్ల్యూ కళాశాలలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించి, పోలింగ్ విధులకు హాజరయ్యే పోలింగ్ అధికారులు, సిబ్బందికి అందజేయనున్న ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్ మొదల్కైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్‌ను అందించాలని సూచించారు. అనంతరం మాగుంట లేఅవుట్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్, మూలాపేటలోని వేద సంస్కృత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మౌలికవసతులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట ఓటర్లకు సహాయం చేసేందుకు ఓటరు అసిస్టెంట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామని, మే 13న ప్రజలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు సంపత్‌కుమార్, సుబ్బారెడ్డి, బిఎల్‌వోలు తదితరులున్నారు.

## అభ్యర్థులతో పోలింగ్ డే విధివిధానాలపై సమీక్షించిన ఆర్.ఓ



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల పోలింగ్ డే విధివిధానాల పట్ల పార్టీల అభ్యర్థులు , వారి తరపున వచ్చిన ప్రతినిధుల తో 117 - నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., అవగాహన కల్పించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ విభాగంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించి ఆర్.ఓ మాట్లాడారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు అభ్యర్థులు పోలింగ్ రోజున పాటించాల్సిన నిబంధనలను ఆర్.ఓ వివరించారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్ద వ్యవహరించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనాల అనుమతులు, అభ్యర్థి వాహనం, ఏజెంట్ వాహనం పట్ల వారికున్న వివిధ సందేహాలను నివృత్తి చేశారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అభివాదం చేయడం వరకే అభ్యర్థులకు పరిమితి ఉందని, మౌఖిక ప్రచారం చేయడానికి అనుమతులు లేవని ఆర్.ఓ. స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రం లోనికి మొబైల్ ఫోన్లను అనుమతించబోమని, మంజూరు చేసిన ఐ.డి. కార్డులను అభ్యర్థులు తప్పనిసరిగా ధరించాలని ఆర్.ఓ. అభ్యర్థులకు , ప్రతినిధులకు సూచించారు.

## నారాయణకి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

- ఎన్నిక సమరానికి సై అంటూ విల్లు ఎక్కిపెట్టిన నారాయణ, వీపీఆర్
- వీఆర్సీ , మూలపేట వరకు భారీ ర్యాలీ
- అడుగడుగునా అపూర్వ స్వాగతం
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు, మహిళా శక్తి టీం, నాయకులు, కార్యకర్తలు, యువత
- పసుపుమయంగా నెల్లూరు నగరం





**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** రాష్ట్రంలో అరాచకపాలనను అంతమొందించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలు తీసుకోవాలని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు. సార్వత్రిక ఎన్నికల పర్వంలో ప్రచారానికి చివరి కావడంతోమాజీ మంత్రి నారాయణ నెల్లూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమరానికి సై అంటూ నారాయణ, వీపీఆర్‌లు విల్లు ఎక్కిపెట్టి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో నారాయణతోపాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,రూప్ కుమార్ యాదవ్.. నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు డాక్టర్ సింధూర పొంగూరు, డాక్టర్ షరణిలు పాల్గొన్నారు. ర్యాలీ నగరంలోని వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ, ట్రంక్ రోడ్డు, ములుముడి బస్టాండ్, చిన్నబజారు, పెద్ద బజారు, మూలపేట సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ముందుగా నారాయణకి టీడీపీ శ్రేణులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ర్యాలీ పొడవునా ఆయనకి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళా శక్తి, యువత తరలి రావడంతో నెల్లూరు నగరం పసుపుమయంగా మారిపోయింది. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఒక నాయకుడు ఓ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే... సంపూర్ణ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 2014లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవకపోయినా... నేను పుట్టిన నెల్లూరును అన్నీ రంగాల్లో డెవలప్‌మెంట్ చేయాలనే లక్ష్యంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని చెప్పారు. దాని ఫలితమే నేటి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ గానీ, తాగునీటి పథకం గానీ, ఎండ్ టూ ఎండ్ రోడ్లు గానీ, అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నెల్లూరు ప్రజల సంక్షేమం కోసం చేపట్టానని చెప్పారు. గతంలో పోటీ చేయకపోయినా ఎంతో చేశానని, కానీ ప్రస్తుతం నేను ప్రత్యక్షంగా పోటీ చేస్తున్నానని, ప్రస్తుతం నా మీద బాధ్యత ఇంకా పెరిగిందని చెప్పారు. నెల్లూరును సమగ్రాభివృద్ధి చేయడమే నా ధ్యేయమని నారాయణ మాటిచ్చారు. జరగనున్న ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యేగా నన్ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తద్వారా కేంద్రం నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్రం నుంచి నేను నిధులు తీసుకొచ్చి... నెల్లూరు అభివృద్ధి చేస్తామని నెల్లూరు ప్రజలకు మాటిస్తున్నట్లు పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు ఎంపీ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఏ పని కూడా జరగకుండా ప్రజలంతా తీవ్రంగా నష్టపోయారన్నారు. జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే... ఎన్‌డీఏ భాగస్వామ్యంతో నెల్లూరు జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రంలో కూటమి గెలవాల్సి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఎనిమిది నియోజకవర్గాల్లోని కూటమి అభ్యర్థులను గెలిపించి గవర్నమెంట్ పామ్ చేయాలని కోరారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఇండియా' కూటమి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో..!





**నెల్లూరు (మేజర్ న్యూస్)** పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని రేపు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి కనకమహాల్, గాంధీ బొమ్మ, విఆర్సి అంబేద్కర్ సర్కిల్ వరకు కాంగ్రెస్, మిత్రపక్షాలైన సిపిఎం, సిపిఐ అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో భారీ రోడ్ షో శనివారం నిర్వహించారు, ఎన్నికల ప్రచారంలో చివరి రోజు కావడంతో అనేకమంది కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ వారి అనుబంధ సంఘాలు భారీగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు, 'ఇండియా'కూటమికి జై అనే నినాదాలుతో నెల్లూరు నగరం మారుమోగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజు, సిపిఎం నెల్లూరు నగర అభ్యర్థి మూలం రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు సిపిఎం, సిపిఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులందరూ టిడిపికి అండగా నిలవాలి

### ... టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్నీ రమణయ్య



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు జిల్లాలో దళితులందరూ టిడిపికి అండగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన నెల్లూరులో శనివారం దళితులారా! మేల్కొండి పాంప్లేట్ విడుదల చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు.

గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో దళితులను అడుగడుగున ఇబ్బంది పెట్టారని ఈ రాక్షస పాలనకు ఇకనైనా ముగింపు పలకాలన్నారు. దళితులను నమ్మించి మోసం చేసి జగన్ అధికారంలకు వచ్చిన తర్వాత దళితులను అనేక విధాలుగా ఇబ్బందులు గురి చేశారన్నారు. లిరూ. 4,038 వేల కోట్ల దళితుల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని విమర్శించారు27 దళిత పథకాలు రద్దు చేసి దళితుల సంక్షేమాన్ని తుంగలో తొక్కారన్నారు.ప్రశ్నించిన దళిత బిడ్డలకు గుండు కొట్టారని మాస్క్ అడిగితే కిరాతకంగా వ్యవహరించారన్నారు. నెల్లూరు జిల్లాలో దళితులందరూ నేడు ఓటు ద్వారా జగన్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే దళితుల సంక్షేమం సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబుని చేసుకోవాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే దళితులకు రద్దు చేసిన అన్ని పథకాలు మళ్లీ అమల్లోకి వస్తాయని, దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారన్నారు

# కోవూరు నియోజకవర్గం

## అభివృద్ధే మా ధ్యేయం - వి.పి.ఆర్

- కోవూరులో రోడ్ షోకు తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

- అడుగడుగునా నీరాజనాలు, పూలవర్షం

మధ్య భారీ గజమాలల మధ్య అపూర్వ స్వాగతం

- ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగిస్తామని వెల్లడి

- షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల జీతాల బకాయిలపై కృషి చేస్తానని హామీ



**కోవూరు (మేజర్ న్యూస్ )**వేమిరెడ్డి దంపతులకు కోవూరు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎక్కడికి వెళ్లినా వేలాదిగా తరలివచ్చి తమ మద్దతు తెలియజేస్తున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. శనివారం నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు పట్టణంలోని రుక్మిణి కళ్యాణమండపం నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు జరిగిన రోడ్ షోలో పాల్గొన్నారు. రోడ్ షోలో భారీ సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో కోవూరు పట్టణం కిక్కిరిసిపోయింది. రోడ్‌షోలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రచారంలో భాగంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... కోవూరు ప్రజల ఆదరణ, ఆప్యాయతల మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైజాగ్‌లో దోచుకున్నది చాలక ఇప్పుడు విజయసాయిరెడ్డి నెల్లూరుకు వచ్చారని అన్నారు. నెల్లూరును దోచుకునేందుకు వచ్చిన విజయసాయిరెడ్డికి నెల్లూరు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మమ్మల్ని కోటీశ్వరులు అంటున్న విజయసాయిరెడ్డి.. వైజాగ్లో ఏకంగా ఓ ప్రయివేట్ యూనివర్సిటీ కడుతున్నాడని, మాది ధర్మ సంపాదనైతే, అతనిది అధర్మ సంపాదన్నారు. మే 14 తరువాత ఆయన ఎవరికీ దొరకడని, ఇక్కడి నుంచి వెళ్లిపోతాడన్నారు. రానున్నది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమని చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అన్నారు వేమిరెడ్డి దంపతులు. కేంద్రంలో ఎన్డీఏ రాష్టంలో చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకొస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి కార్మికులకు జీతాల బకాయిలు ఇప్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డిని, నెల్లూరు ఎంపీగా తనను గెలిపించవలసిందిగా వేమిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నాయకులు "నాకేంటి" అన్న ధోరణిని వీడితే ఏళ్ల తరబడి మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడం పెద్ద సమస్య కాదన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గత 45 రోజుల నుంచి కోవూరు నియోజకవర్గంలోని దాదాపు 85 గ్రామాలు తిరిగానని జీవితంలో తొలిసారిగా పల్లె ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసి చలించి పోయానని శ్రీమతి ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గంలో పాడి పంట లు సుభిక్షంగా ఉండేలా వ్యవసాయ హబ్ గా మారుస్తామన్నారు. మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించండి. ఎన్నికల సందర్భంగా వేలాది మందితో ప్రత్యక్ష్యంగా కలుసుకున్న సందర్భంగా తాను నిరుద్యోగ సమస్యను గుర్తించానని చదువుకొని ఉద్యోగాలు రాని పిల్లలు ఇంట్లో ఉంటే ఆ తల్లితండ్రులు పడే బాధ తల్లిగా తనకు తెలుసని భావోద్వేగానికి లోనయ్యారు. టిడిపి ఎన్డీఏలో భాగస్వామి అయినందున ఎంపీగా విపిఆర్ కి కేంద్ర ప్రభత్వ పెద్దలతో సన్నిహిత సంబంధాలు వున్న నేపథ్యంలో వేమిరెడ్డి సహకారంతో ఇఫ్కో లో పరిశ్రమలు స్థాపనకు కృషి చేస్తామన్నారు. తనను కోవూరు ఎమ్మెల్యేగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి నెల్లూరు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావలసిందిగా శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# రెచ్చగొట్టిన ప్రసన్న..... రెచ్చిపోతున్న కొండన్న

**బుచ్చిరెడ్డి పాలెం (మేజర్ న్యూస్ ) కోవూరు నియోజకవర్గం లో వైస్సార్సీపీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవడం లేదు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నుంచి గ్రామ స్థాయి తెలుగుదేశం పార్టీ నేతలను ప్రసన్న కుమార్ రెడ్డి రెచ్చగొట్టడం వారు రెచ్చిపోయి ప్రసన్న పై ధ్వజమెత్తడం సర్వసాధారణ మై పోయింది. మొన్నటికి మొన్న ఇందుకూరుపేట కు చెందిన కళ్యాణ్ రెడ్డి పై ధ్వజమెత్తిన ప్రసన్న నిన్న బుచ్చిరెడ్డి పాలెం మండలం సాల్మాన్ పురం గ్రామానికి చెందిన మాజీ ఎం. పి. టి. సి. సభ్యులు సిద్దన కొండారెడ్డి పై నోరు జారి ఆయన ఆగ్రహం కు గురైన సంఘటన ఇది.**



బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ లో శుక్రవారం రాత్రి రోడ్ షో లో పాల్గొని తిరిగి వెళ్ళుతూ మండలం లోని సాల్మాన్ పురం గ్రామం లో సభ ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆ సభ లో తను చేసిన అభివృద్ధి గురించి చెప్పి ఓట్లు అభ్యర్థించాల్సిన ప్రసన్న కుమార్ రెడ్డి వాటిని వదిలి పెట్టి ఇటీవల తమ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లోకి వెళ్లిన మాజీ ఎం. పి. టి. సి. సభ్యులు సిద్దన కొండారెడ్డి పై వ్యక్తి గత ఆరోపణలు చేశారు. తన ఎం. పి. టి. సి. పదవిని ఇచ్చి తన పరపతి తో ఎంతో చేస్తే కొండారెడ్డి తెలుగుదేశం పార్టీ సూటు కేసు లకు అమ్ముడుపోయి ద్రోహం చేశారని విమర్శించారు. ఇలాంటి ద్రోహులను ముందు ముందు తన ఇంటి గడప ను కూడా తొక్కనివ్వనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సాల్మాన్ పురం గ్రామం ఒక్కసారి గా ఉలిక్కి పడింది. శాసన సభ్యుని స్థాయి లో ప్రసన్న కుమార్ రెడ్డి వ్యక్తిగత ఆరోపణలు చేయడం ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో రెచ్చిపోయిన మాజీ ఎం. పి. టి. సి. సభ్యులు సిద్దన కొండారెడ్డి శనివారం పత్రికా విలేకర్ల సమావేశం పెట్టి ప్రసన్న కుమార్ రెడ్డి ని కడిగి పారేశారు. ప్రసన్న కుమార్ రెడ్డి కి రాజకీయ బిక్ష పెట్టి, మంత్రి పదవి ని సైతం ఇచ్చి ఆదుకున్న తెలుగుదేశం పార్టీ ని వీడి ఎన్ని సూటు కేసులు తీసుకొని కాంగ్రెస్ పార్టీ లో చేరారని విమర్శించారు. తాను ఎం. పి. టి. సి. సభ్యునిగా ఎన్నికైన నాడు తెలుగుదేశం పార్టీ నేతలు ఎన్నిసార్లు పిలిచినా ఆ పార్టీ లోకి వెళ్లలేదని ఆ విషయం లో ఎన్నిసార్లు కొండన్న మనవాడు అని అభినందించిన విషయం మర్చిపోయావా ప్రసన్న అని ప్రశ్నించారు. ఓటమి భయం తో ఏది నోటికి వస్తే అది మాట్లాడుతున్న ప్రసన్న కుమార్ రెడ్డి ని చూస్తే జాలి వేస్తుందన్నారు. 2019 ఎన్నికల్లో వేమిరెడ్డి దంపతుల నుంచి డబ్బులు తీసుకొని గెలిచిన ప్రసన్న ఇప్పుడు వారిని విమర్శించడం తో వైస్సార్సీపీ లోని కోవూరు నియోజకవర్గం నేతలు సైతం సిగ్గుపడుతున్నారని విమర్శించారు. వ్యక్తిగత విమర్శలతో తమ కుటుంబ పరువు ను బజారుకు నల్లపరెడ్ల కీర్తి ని ప్రసన్న కుమార్ రెడ్డి తుడిచి పెట్టుతున్నారని ఆ కుటుంబ అభిమానులు ఆవేదన చెందుతున్నారు.



**ప్రమాణం కు సిద్ధమా..... సిద్దన కొండారెడ్డి..**

నేను సూటు కేసులు తీసుకొని పార్టీ మారినట్లు చెప్పిన ప్రసన్న కుమార్ రెడ్డి మా గ్రామ దేవత సాలూమానమ్మ తల్లీ వద్ద ప్రమాణంచేయుటకు కు రావాలి. నేను వేమిరెడ్డి దంపతుల ప్రజా సేవ నచ్చి తెలుగుదేశం పార్టీ లోకి వెళ్ళానని నేను ప్రమాణం చేస్తాను. నీవు చేస్తావా.. ఇప్పటికే నీ గ్రామ దేవత కోటమ్మ తల్లీ దగ్గర బ్రతికి ఉన్న తమ్ముళ్లకు పిండాలు పెట్టిన నీవు దేనికైనా సిద్ధం గా ఉంటావు. అయినా ఎంతో శక్తివంతమైన ఆ గ్రామ దేవత వద్ద ప్రమాణం ఎప్పుడు చేస్తావో చెప్పితే నేను కూడా వచ్చి ప్రమాణం చేస్తాను.

**గ్రామ సమస్యలు వల్లే..... మూరంరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి**



గ్రామం లో సంవత్సరాలు తరబడి ఎక్కడి సమస్యలు అక్కడే ఉండడం తో నే నేను వైస్సార్సీపీ పార్టీ నీ వీడి తెలుగుదేశం పార్టీ లోకి వెళ్ళాను. గ్రామం లో ప్రధాన సమస్య అయినా స్మశానం 42సంవత్సరాల నుండి లేకపోవడం తో పాటు, దళితులకు ఇల్లు లేక కాలువ గట్టు పైన ఉండడం చాలా బాధాకరం. ఎన్నిసార్లు శాసన సభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డి కి విన్నవించుకున్న కూడా సమస్యలను పరిష్కరించలేదు. దీంతో మనస్థాపానికి గురై పార్టీ మారాము.

**వ్యాపారవేత్త ని పార్టీ లోకి ఎలా చేర్చుకున్నావు.... జమ్మన రమణా రెడ్డి.**



తెలుగుదేశం పార్టీ కి చెందిన ఓ వ్యాపారవేత్త ని 2019 ఎన్నికలు తరువాత ఎలా వైస్సార్సీపీ పార్టీ లోకి చేర్చుకొన్నారో ప్రసన్న కుమార్ రెడ్డి తెలియజేయాలి. ఎన్ని సూటు కేసులు ఇచ్చారో... లేక పోతే ఎన్ని సూటు కేసులు తీసుకుని చేర్చుకున్నారో నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చెబితే బాగుంటుంది. ఆ వ్యాపారవేత్త నే మళ్ళీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ లోకి రావడానికి విశ్వప్రయత్నాలు చేశారు. ఆ ప్రయత్నాలు పలించక వైస్సార్సీపీ పార్టీ తరపునే ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత తెలుగుదేశం పార్టీ నాయకులకు ఫోన్ లు చేసి పార్టీ లోకి వస్తాను అని బతిమిలాడారు. ఫోన్లు చేసిన కాల్ లిస్ట్ కూడా ఉంది.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-**ఎన్నికల సందర్భంగా డబ్బు మద్యం పంపకం జరపకుండా ప్రజలను ఓటు అడగడం జరుగుతుందని కోవూరు నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన రాజుపాలెం లో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించారు . పెద్ద ఎత్తున ప్రజలు కాంగ్రెస్ వాదులు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. సామాన్యుడే కానీ సేవ చేయడంలో కుబేరుడుగా పేరు తెచ్చుకుంటున్న కిరణ్ కుమార్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోయారు. ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజుతో కలిసి రోడ్ షో నిర్వహించారు. రాజుపాలెం సెంటర్లో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో 25 అంశాలను చేర్చి వాటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. రాజన్న జలధర పేరుతో ప్రతి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీరు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల రైతుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేస్తామన్నారు. కోవూరులో రోడ్ల విస్తరణ సెంట్రల్ లైటింగ్ చేపడతామన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతన రోజుకు 400 రూపాయలు అందిస్తామన్నారు. తీర ప్రాంత గ్రామాల్లో ఉప్పు పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. మత్స్యకారులకు జట్టిలు మత్స్య సంపద ఆరబెట్టుకునేందుకు ప్లాట్ఫారంలు, శీతల గిడ్డంగులు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని స్మశాన వాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ విధి దీపాలు వేస్తామన్నారు. ఇఫ్కో సెర్చ్ రైతులకు న్యాయపరమైన సమస్యలను అధిగమించి భూ పరిహారం అందిస్తామన్నారు. పెన్నా డెల్టా సాగునీటి కాలువలు చెరువులో మరమ్మతులు చేయిస్తామన్నారు. అరటి తమలపాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. పేద మహిళల



ఉపాధి కల్పన దిశగా చర్యలు చేపడతామన్నారు. ప్రతి మండల కేంద్రంలో 24 గంటలు అంబులెన్స్ సేవలు ఉచితంగా అందుబాటులోకి తెస్తామన్నారు. ఉచిత గా పేదలకు అందుబాటులో ఉంచుతామన్నారు. మేనిఫెస్టోలో చేర్చిన అంశాలే కాకుండా రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని ఐదు అంశాలను ప్రజలకు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో తనను ఎంపీ అభ్యర్థిగా కొప్పుల రాజును హస్తం గుర్తుపై ఓటు వేసి ప్రజలు గెలిపించాలని కోరారునెల్లూరు ఎంపీ అభ్యర్థి కే రాజు మాట్లాడుతూ దేశంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలో తలపడుతున్న అన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి రాహుల్ పిఎం అవుతారన్నారు. కోరు నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాడన్నారు. ఆయన గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందరూ సమానంగా అభివృద్ధి చెందాలి అంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. సంపదను అందరికీ సమానంగా పంచాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూర్జహాన్, చాన్, మస్తానయ్య, నరేష్, సిపిఎం పార్టీ నాయకులు గోనే దయాకర్ చల్ల కోలుసు మల్లికార్జున గోపాలయ్యాి తరులు ఉన్నారు.

# చేవూరు శ్రీధర్ రెడ్డి కి జై కొడుతున్న ఆత్మకూరు ప్రజలు



**ఆత్మకూరు (మేజర్ న్యూస్ )** ఆత్మకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి నియోజకవర్గం లోని ఏ గ్రామానికి వెళ్లినా కూడా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థులు జాబితా లో ఆత్మకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా చేవూరు శ్రీధర్ రెడ్డి పేరు ప్రకకటించడం తో నియోజకవర్గం లోని ప్రజలతో పాటు, బడుగు,బలహీన వర్గాల వారు, మైనారిటీ లు తమ సంతోషాన్ని వ్యక్త పరుచుతూ బాణ సంచాలు పేలుస్తూ, స్వీట్ లు పంచిన విషయం తెలిసిందే. తన నామినేషన్ కు ముందు నుంచే చేవూరు శ్రీధర్ రెడ్డి తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. నామినేషన్ రోజు నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు వెళ్లి మద్దతు తెలిపారు. ఆ ఉత్సహాన్ని చూసి గ్రామాలలో చేవూరు శ్రీధర్ రెడ్డి కి మరింత బలం పెరిగింది. గ్రామాలలో ప్రచారం చేస్తున్నప్పుడు ఇందిరమ్మ పరిపాలన, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలు శ్రీధర్ రెడ్డి కి వివరిస్తూ తమ ఓట్లు అన్నీ మీకే అని హామీ ఇస్తున్నారు. అరుంధతి, హరిజన వాడ లతో పాటు బి. సి. కాలనీ లకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు చేవూరు శ్రీధర్ రెడ్డి కి బ్రహ్మ రథం పడుతూ, జై కాంగ్రెస్, జై శ్రీధర్ అన్నా , జై వై. ఎస్. ఆర్. అంటూ నినాదాలు వేస్తూ, బాణా సంచాలు కాలుస్తూ, కాంగ్రెస్ జండాలు పట్టుకొని శ్రీధర్ రెడ్డి తో పాటు ఆ ప్రాంతం వాసులు కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ, మనందరి ఓట్లు శ్రీధర్ రెడ్డి అన్నకే అంటూ, హస్తం గుర్తుకే మన ఓటు అంటూ ముక్త ఖంఠం తో చెప్పుతుండడం విశేషం. ఇదే విధంగా గా అన్నీ వర్గాలలో కూడా మార్పు వచ్చి శ్రీధర్ రెడ్డి కి నియోజకవర్గం లోని అన్నీ గ్రామాలలో మార్పు వచ్చినట్లయితే ఆత్మకూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి గెలుపు ఖాయం అని విశ్లేషకులు అంటున్నారు. ఒక పక్క ఇందిరమ్మ పరిపాలన, ఇంకో పక్క దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి పరిపాలన, మరో పక్క శ్రీధర్ రెడ్డి నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం లో స్థానికుడు కావడం కలిసి వచ్చింది. వీటన్నిటి తో పాటు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకొంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని చెప్పడం తో పాటు,ప్రతి పేదవాడికి ఇల్లు, దున్నేవాడిదే భూమి, చట్ట సభల్లో మహిళలకు పురుషులతో సమానంగా అన్నీ హక్కులను కలిపిస్తామని . కాంగ్రెస్ పార్టీ ముందు చూపు తో దేశం కోసం చేసిన అనేక సంస్కరణ లు నేటికీ ఫలితాన్ని ఇస్తుందని,దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను మళ్ళీ అమలు చేస్తామని చెప్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షలు, ప్రత్యేక హోదా 10సంవత్సరాలు గ్యారంటీ, ఇల్లు లేని వారికి 5లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వితంతువు లకు 4000రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400రూపాయలు,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రము ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50%లాభం తో మద్దతు ధర లను కలిపిస్తూ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు పెట్టే వారికి రాయితీ లు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90శాతం నిధులను గ్రాంట్లు గా,10శాతం నిధులను ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకు రుణం గా ఇస్తామన్నారు.ఇందిరా గాంధీ పేదలపాలిట పెన్నిధి అన్నారు. దేశం లో నెలకొన్న అసమానతలను తొలిగించేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదని, నియోజకవర్గం లోని ప్రజలకు చెప్తుండడం తో ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుంది. ఇదే విదంగా నియోజకవర్గం లోని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మేని పేస్టో ని ప్రజలు ఆదరించినట్లయితే కాంగ్రెస్ పార్టీ కి నియోజకవర్గం లో గెలుపుకు తిరుగులేదని, కాంగ్రెస్ పార్టీ తరపున ఆత్మకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి గెలవడం ఖాయం అని నియోజకవర్గం లోని అన్నీ గ్రామాలలో ప్రజలు ఆయా గ్రామాల అంగళ్ళు, రచ్చ బండలు దగ్గర, పొలాల్లో, ముఖ్యం గా మహిళ లు బారాకట్ట ఆడుకునే దగ్గర చర్చించుకోవడం గమనార్హం.

# విజయం చేకూరిస్తే కనీవినీ ఎరుగని అభివృద్ధి చేసి చూపుతా

### -దుర్మార్గపు పాలన పోవాలి
### -ప్రత్యర్థులు నేరచరితులు -టిడిపి అభ్యర్థి "ఆనం"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూరిస్తే రానున్న ఐదేళ్ళ కాలంలో నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని అనూహ్య అభివృద్ధి సాధించి చూపుతానని, రాష్ట్రంలో వైసిపి దుర్మార్గపు పాలనను పారదోలాలని, తమ ప్రత్యర్థులు నేరచరితులని, అలాంటి వారిని ఎన్నుకోరాదని మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక రవితేజ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. తానుగతంలో ఐదేళ్ళు ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో మంత్రిగా వ్యవహరించగా విద్య,వైద్యం,సాగు,తాగునీరు, రోడ్లు,భవనాలు, వంతెనలు తదితర అన్నిరంగాల్లో అనూహ్యంగా ప్రగతిని పరుగులు తీయించానని, మరో దపా అవకాశం ఇస్తే మరింతగా సేవచేస్తానని, గత పదేళ్ళు ఆత్మకూరులో అభివృద్ధి శూన్యమని, తాను గతంలో చేసిన పనులు ఎక్కడవేసిన గొంగళిఅక్కడే ఉందని, తాను వాటన్నింటినీ పూర్తిచేస్తానని ఆనం పేర్కొన్నారు. ఆనం సంజావరెడ్డి హైలెవల్‌కెనాల్‌పనులు పూర్తిచేయిస్తానని, నడికుడి-శ్రీకాళహస్తి రైలుమార్గం పూర్తిచేయిస్తానని, పరిశ్రమలు సాధించి యువతకు ఉద్యోగావకావాలు కల్పిస్తానని, సోమశిల పనులు పూర్తిచేయిస్తానని, నియోజకవర్గంలోని ప్రతి పొలానికి సాగునీరు, ప్రతిపల్లెకు తాగునీరు అందిస్తానని , తాను మాటలమనిషినాకదని, చెప్పింది చేయడమే తన నైజమని, అందుకుగా గతంలో తానుచేసిన అభివృద్ధిపనులే నిదర్శనమని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. జగనోహ్మహన్‌రెడ్డి పాలన అవినీతి,అరాచకాల, దోపిడీల,మాఫియాల మయమని, అనేక సంక్షేమపథకాలు రద్దు చేశారని, అభివృద్ధి శూన్యమని, రాజధాని లేకుండా చేశారని ఆనం తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలుగుదేశంను గెలిపిస్తే చంద్రబాబునాయుడు అన్ని సంక్షేమపథకాలు అమలుచేస్తారని, మ్యానిఫెస్టోలో అన్నివర్గాలకు ఇచ్చిన హామీలు అమలుచేసి అత్యంత ప్రయోజనం కల్పిస్తారని, సూపర్‌సిక్స్‌పథకాలు అన్నివర్గాలకు ఎంతో ప్రయోజనకరమని,



మహిళలకు మరిన్ని ప్రయోజనకర కార్యక్రమాలు అమలుచేస్తారని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక నేరస్థుడు జగన్మోహన్‌రెడ్డి కాగా ఇక్కడ ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్న విజయసాయిరెడ్డి ఏ2 నిందితుడని, ఎమ్మెల్యే అభ్యర్థి విక్రమ్‌రెడ్డి కూడా ఆర్థికనేరస్థుడుగా కేసులు నమోదయ్యాయని , అలాంటి నాయకులను ఎన్నుకుంటే అత్యంత దారుణంగా ఉంటుందని, ప్రజలు గమనించి ఎలాంటి ఆరోపణలు, కేసులు లేని, అభివృద్ధి,సంక్షేమం సాధించగల సమర్థతగల నాయకులుగా టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చి సేవచేసే అవకాశం కల్పించాలని రామనారాయణరెడ్డి కోరారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, జిల్లా కేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, ఎల్.వి.రమణయ్య, తుమ్మల చంద్రారెడ్డి, పులిమి శైలజారెడ్డి, కేతా విజయభాస్కరరెడ్డి, సుంకర పెంచలచౌదరి, చల్లారవికుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి,షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, టిడిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి,దాసరి మధుసూధనరావు,. నలిశెట్టి రవికుమార్,పల్లవోలు జయాకర్, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, హయత్‌బాషా, గోరీ షబ్బీర్, న్యాయవాది ఎస్.మహదేవరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో భారీ చేరికలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మాజీమంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి జైకొడుతూ శనివారం స్థానిక రవితేజ కళ్యాణమండపంలో ఆయన సమక్షంలో పలుగ్రామాల వారు తెలుగుదేశంలో చేరారు. ఆత్మకూరు మండలం నాగులపాడు, అనంతసాగరం మండలం శంకరనగరం, మర్రిపాడు మండలం తిక్కవరం,పల్లవోలు, అల్లంపాడు,చేజర్ల మండలం బిల్లుపాడు తదితర గ్రామాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు తమ అనుచరులతో తెలుగుదేశంలో చేరారు. వారందరికీ రామనారాయణరెడ్డి



టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, తుమ్మల చంద్రారెడ్డి, కేతా విజయభాస్కరరెడ్డి, కేతా వేణుగోపాల్‌రెడ్డి, సుంకర పెంచలచౌదరి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పులిమి శైలజారెడ్డి, గోపారం వెంకటరమణమ్మ, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆత్మకూరులో దద్దరిల్లిన "ఆనం" మోటర్‌బైక్ ర్యాలీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో మాజీ మంత్రి, నియోజకవర్గవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మోటర్‌సైకిళ్ళ ర్యాలీ దద్దరిల్లింది. వేలాదిమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు మోటర్‌సైకిళ్ళపై ర్యాలీలో పాల్గొన్నారు. తొలుత ఆనం రామనారాయణరెడ్డి మోటర్‌సైకిల్‌పై కూర్చొని తెలుగుదేశం పతాకం చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక సత్రం సెంటర్‌నుండి వైశ్యాబజార్, హనుమాన్‌సెంటర్, మున్సిపల్ బస్టాండు, జెఆర్‌పేట, ఎల్‌ఆర్‌పల్లిలమీదుగా ఈ మోటర్‌సైకిల్ ర్యాలీ సిగించారు. పార్టీపతాకాలను చేతబూని కేరింతలు కొడుతూ కొనసాగించిన ర్యాలీతో పట్టణం దద్ధరిల్లింది. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, జిల్లా కేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, ఎల్.వి.రమణయ్య, తుమ్మల చంద్రారెడ్డి, పులిమి శైలజారెడ్డి, కేతా విజయభాస్కరరెడ్డి, సుంకర పెంచలచౌదరి, చల్లారవికుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి,షేక్ గౌస్‌బాషా, గంధళ్ళ వేణు, టిడిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి,దాసరి మధుసూధన రావు,. నలిశెట్టి రవికుమార్,పల్లవోలు జయాకర్,తూమాటి శశిధర్‌రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, హయత్‌బాషా, గోరీ షబ్బీర్, న్యాయవాది ఎస్.మహదేవరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో హోరెత్తిన మేకపాటి బైక్‌ర్యాలీ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ఎన్నికల ప్రచారం చివరిరోజైన శనివారం స్థానిక ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మోటర్‌సైకిల్‌ర్యాలీ హోరెత్తించింది. నెల్లూరుపాళెం నుండి మేకపాటి విక్రమ్‌రెడ్డి తదితరులు ప్రత్యేకవాహంపై రాగా వెంబడి వేలాదిమంది మోటర్‌సైకిళ్ళ ర్యాలీ నిర్వహించారు. పార్టీపతాకాలు చేతబూని నినాదాలు చేస్తూ ఈర్యాలీ నిర్వహించగా పట్టణంలో హోరెత్తింది. నెల్లూరుపాళెం నుండి ఎల్‌ఆర్‌పల్లి, సోమశిలరోడ్డుసెంటర్, క్రిస్టియన్‌పేట, మేదరవీది, సత్రంసెంటర్‌ల మీదుగా మున్సిపల్ బస్టాండు వరకు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, బిఎస్‌ఆర్‌ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి,వైసిపి నాయకులు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు,పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్యయాదవ్, మహబూబ్‌బాషా, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## మదర్స్ డే సందర్భంగా చిన్ని కవిత



వింజమూరు మేజర్ న్యూస్ మదర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని ఒక చిన్ని కవితను అందిస్తున్నాము

తన పొత్తిళ్లలో బొమ్మను
చేసి,పొత్తికడుపు నుండి
పొదుచుకుంటూ వచ్చే ఆ బొమ్మను
నవ మాసాలు తన గర్భగుడిలో
మోసి ,,
నరకాన్ని చవిచూస్తూ – పురిటి నొప్పుల సైతం భరించి...
రక్తపు మడుగులో రంకెలేస్తూ,,
ఉదరం నుండి ఉదయభానుడి వలె వచ్చిన ఆ పుట్టిన బిడ్డను చూచి,,
పురిటి నొప్పులు మరిచే పుణ్యమూర్తి.... "అమ్మ ".
ఋతువుల నడుమ నలిగి – కొంగొత్త ఋతువై నడిచి...
పురిటి నొప్పుల బాధ తెలియని పురుషజాతికి తల్లియై...
తన క్షీరామృతాన్ని బిడ్డకు పంచి...
ఉగ్గుపాలతో జోలపాడి కథలెన్నో చెప్పేది.... "అమ్మ".
అమ్మ గురించి చదవాలంటే చాలునా ఈ చిన్న జన్మ...
ఎంత చదివినా ఒక వాక్యం మిగిలుండే ఉద్గ్రంథం... "అమ్మ"
ఆ ముక్కోటి దేవతల సమరూపం నీవమ్మ..!
ఆ బ్రహ్మ సృష్టించిన మరో బ్రహ్మ..."అమ్మ".
అమ్మ అనురాగం తీర్చే దారేది..?
ఆ అమ్మకు మరుజన్మలో 'అమ్మ'నవ్వడం తప్ప.

కవిత్వ రచయితగుండ్రా. మనోజ్ కుమార్

## సంక్షేమ పథకాలు జగన్ కే సాధ్యం. మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి.



ఉదయగిరి మేజర్ న్యూస్. సంక్షేమ పథకాల రూపకర్త వాటిని అమలు చేసే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు శనివారం ఉదయగిరి పట్టణంలోచాకలివీధి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మరియు విజయ సాయి రెడ్డి గారి గెలుపు కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన చేజర్ల సుబ్బారెడ్డి ఈ సందర్భంగా చేజర్ల సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అదేవిధంగా ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి జగనన్నకి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏరియా సలీం ఉప్పుటూరు హరి సైదాపురం ప్రసాద్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## కొండాయపాలెం పంచాయతీలో వైఎస్ఆర్సిపి భారీ బైక్ ర్యాలీ



ఉదయగిరి మేజర్ న్యూస్. ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీల్లో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల వైసీపీ కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని దుర్గం పల్లి గంగిరెడ్డిపల్లి కొండాయపాలెం వెంకటరావుపల్లి గానుగ పెంటపల్లి మాసాయిపేట వీరారెడ్డిపల్లి గ్రామాల్లో బైక్ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఎంపీగా వేనంబాక విజయ్ సాయి రెడ్డిని రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైసీపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేమరి కృష్ణ జై కృష్ణ బాలిరెడ్డి చిన్న బాల తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబు నాయుడు రావాలి.

### మాజీ శాసన సభ్యులు వంటేరు.వేణు గోపాల్ రెడ్డి.

### నిత్యం ప్రజా సేవలో ఉన్న మా భావ కాకర్ల సురేష్ ను గెలిపించండి -కాకర్ల సురేఖ.

జలదంకి, మేజర్ న్యూస్:–రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే మరల చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని మాజీ శాసన సభ్యులు వంటేరు.వేణుగోపాల్ రెడ్డి,మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన.చెంచల బాబు యాదవ్ తెలిపారు.జలదంకి మండలం లోని బ్రాహ్మణ క్రాకా తొమ్మిదవ మైలు గ్రామంలో ఉదయగిరి ఎన్డీఏ అభ్యర్థి కాకర్ల సురేష్ మరదలు కాకర్ల సురేఖ తో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం తోనే పేదలకు సంక్షేమ పథకాలు వస్తాయని తెలిపారు.కాకర్ల.సురేష్ గత రెండు సంవత్సరాలుగా సొంత నిధులతో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.ఉదయగిరి నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే



ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్,నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వెమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు వంటేరు జయ చంద్ర రెడ్డి,వంటేరు పద్మావతి,వరదరెడ్డి,రాకేష్ రెడ్డి, గంగపట్ల మాల కొండయ్య, వల్లేపు ఏడుకొండలు, మండల టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ పందిటి అంబేద్కర్ మాదిగ

వింజమూరు మేజర్ న్యూస్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం వింజమూరు మండలంలోని అరుంధతివాడలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ గోచిపాతల ఆనంద్ రావు మాదిగ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కై ఎమ్మార్పీఎస్ నేతల ప్రచారం చేపట్టేరు ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పందిటి అంబేద్కర్ మాదిగపాల్గొని మాట్లాడుతూ,టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ఎమ్మార్పీఎస్ నేతలు ప్రతీ మాదిగ పల్లెలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలిపించుకునే భాద్యత మనదని ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా ఎమ్మార్పీఎస్ ప్రతి మాదిగ పల్లెల్లో గడపగడపకు ప్రచారం చేస్తూ నియోజకవర్గంలోని మాదిగలు ఏక తాటిపైకి రావాలని మాదిగల మహాజన నేత మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుని ఒక్క సారి అందుకుని ఓటుని వినియోగించుకుని ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటాలని పిలుపునిచ్చారు టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ ,ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే మాదిగల గెలుపుగా భావించి ఇప్పటి వరకు ఎస్సీ వర్గీకరణ పై స్పందించని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన ద్వజం ఎత్తారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను



గెలిపించుకుంటే మన మాదిగల భవిష్యత్ మారుతుందని ఇప్పటి కైన మాదిగలు ఒక్కసారి మన మంచి కోరేవారికి అండగా ఉండాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో,ఎమ్మార్పీఎస్ నాయకులు గంగపట్ల నాగరాజు,గంగపట్ల వెంగళరావు మాదిగ,గంగపట్ల రవీంద్ర మాదిగ,గంగపట్ల సురేష్ మాదిగ,జి మురళి మాదిగ,జి.మధు మాదిగ,జి దుద్దుకూరి నాగరాజు,గంగపట్ల నవీన్ మాదిగ,ఎం.శ్రీకాంత్,జి హేమంత్, పి బాలు మాదిగ,గ్రామంలో మాదిగ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ప్రియులతో కిక్కిరిసిన రోడ్లు



వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరు పట్టణంలో స్థానిక బంగ్లా సెంటర్లో మద్యం ప్రియులు తో రోడ్లు కిక్కిరిసి పోయాయి. ఎన్నికల నేపథ్యంలో రానున్న మూడు రోజులు మద్యం షాపులు ఉండకపోవడంతో షాపులు తెరవక ముందే మద్యం షాపుల ముందు మద్యం ప్రియులు క్యూ కట్టారు. స్థానిక పోలీసులు ఎస్సై కోటిరెడ్డి ఆధ్వర్యంలో వరుసలో నిలబెట్టి తోపులాటకు చోటు ఇవ్వకుండా తమ సిబ్బందితో సెక్యూరిటీ నిర్వహించారు. గవర్నమెంట్ వారు నిర్దేశించిన టైం ముగియడంతో ఒంటి గంటకి షాపులు మూతపడటంతో మందుబాబులు వెను తిరిగారు.

# సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సహకరించాలి



నెల్లూరు (మేజర్ న్యూస్) ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారా యణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హల్ లో జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో అనుమతి లేకుండా వాహనాలను వినియోగించకూడదని ఆయన అన్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 13వ తేదీ ఉదయం7 గంటల నుండి సాయంత్రం 6 వరకు జరుగు తుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలోపు ఎవరు ఉండకూడదన్నారు. ఈనెల 13వ తేదీ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 5:30 గంట లకు మాక్ పోల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే రాజకీయ పార్టీల ఏజెంట్లు ఉదయం 5:30 గంటలకు అందుబాటులో ఉండాలన్నారు. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఇద్దరు , ఒక టేబుల్ రెండు కుర్చీలతో ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఓటర్లు జాబితాలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఓటర్లు తమ గుర్తింపు కార్డులను చూపించి ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల కు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే సి విజిల్ యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 12 మే 2024

# కావలి నియోజకవర్గం

## వ్యాపార సముదాయాలను చైతన్య పరుస్తున్న కావలిఆర్యవైశ్య సంఘం. తిరువీధి ప్రసాద్ పుట్టినరోజు కు కావ్య కి ఎమ్మెల్యేగా గిఫ్ట్



**కావలి మేజర్ న్యూస్:** కావలి ట్రంక్ రోడ్డు శనివారం తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార హోరు ప్రారంభమైనది అక్కడ ప్రచారం చేస్తుండగా వ్యాపారస్తుల నుంచి వస్తున్న ఆ స్పందన చూచి కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని శనివారం ప్రచారం చేస్తున్న ఆర్యవైశ్యులు తెలిపారు. వ్యాపార సోదరులకు బ్యాలెట్ నమూనా పత్రాలను అందజేసి కావలి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి శ్రీ కావ్య కృష్ణారెడ్డి ని, ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కిమీ అమూల్యమైన ఓట్లు సైకిల్ గుర్తుపై 2 వ నెంబర్ పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రార్థిస్తున్నామని కావలి పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య వ్యాపార వర్గాల నేత తిరువీధి ప్రసాద్,అనుమల శెట్టి శివ, తటవర్తి వాసు మాట్లాడుతూ,కల్మషం లేని వ్యక్తి విద్య వంతుడు ,సేవా సత్పరుడు అని తెలుపుతూ ప్రచారం చేయడం జరిగింది. కావలిని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించమని, వ్యాపారస్తులను కరపత్రాలు పంచుతూ ప్రార్థించారు.ముఖ్యంగా ఈ ఎన్నికలు ఎన్నడు లేని విధంగా ఆర్యవైశ్యులు ఎంతో ఉత్సాహంతో మరియు ఉల్లాసంగా,మనో నిబ్బరంగా, స్వేచ్ఛగా నిజాయితీగా ముందుకు వచ్చి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకడం శుభ సూచకం. " కావ్యా గెలుపు కావలి అభివృద్ధికి మలుపు" అని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు..కావ్యా కి టిక్కెట్ వచ్చినప్పుడే గెలుపు ఖాయమని మెజార్టీ పైనే అఖండంగా మెజార్టీ రావాలని ప్రచారం చేస్తున్నట్లు తిరివీధి తెలిపారు.జూన్ 4 వ తేదిన కావలి లో ఎమ్మెల్యే గా కావ్యా కృష్ణ రెడ్డి, రాష్ట్రం లో చంద్రబాబు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని అది మనం చూస్తున్నామని తెలిపారు. జూన్ 4న తిరివీధి ప్రసాదు పుట్టిన రోజు సందర్భంగా కావ్యా కి బహుమతిగా ఎమ్మెల్యే గెలుపు ఇచ్చిభారీగా సంబరాలు జరిపేందుకు సిద్ధం చేసుకుంటున్నారు.

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి

### .. అన్నంగి రమణయ్య , పద్మజా యాదవ్



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నంగి రమణయ్య , పెరుమాళ్ళ పద్మజా యాదవ్ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు రోడ్డు రాధే గెస్ట్ ఇన్ లో శనివారం ఉదయం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

### మన దేశ, రాష్ట్ర భవిష్యత్ ని కాపాడుకోవాలంటే....

## కాంగ్రెస్ అధికారం లోకి రావాలి.....




**సంగం (మేజర్ న్యూస్ )** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే అవినీతి, అక్రమాలు తో పాటు సామాన్య ప్రజల పై పన్నుల రూపం లో నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు నుంచి విముక్తి పొంది మన దేశ, రాష్ట్ర భవిష్యత్ ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని ఆత్మకూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన సంగం మండలం లోని సంగం టౌన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రజలు బ్రహ్మ రధం పట్టారు. ఈ సందర్బంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్ధిక వ్యవస్థ ను నాశనం చేసి నిరుద్యోగం, ఆకలి చావులు పెంచిందన్నారు.మూడు రాజధానులు పేరుతో రాష్టం లో ఎక్కడ రాజధాని అని చెప్పుకొనే పరిస్థితి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టం అప్పుల కుప్పగా మారిందన్నారు. కరెంట్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, వాహన టాక్స్ లు, ఇంటి పన్నులు, నిత్యావసర సరుకులపై భారీగా రేట్లు పెంచిందని గుర్తు చేశారు. ఇసుక, మద్యం ఎరులై పారుతుందన్నారు.జగన్ ప్రభుత్వం గంజాయి ని ప్రోత్సహించి ఒక తరాన్ని నాశనం చేసిందన్నారు. మెగా డి. ఎస్. సి. పేరు తో నిరుద్యోగులను దగా మోసం చేసిందని ఆయన ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిపేస్టో తో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే పేద ప్రజల బతుకులు బాగుంటాయి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే కె. జి. నుండి పి. జి. వరకు ఉచిత విద్య ఉంటుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకి నాలుగు వందల రూపాయలు వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి అయినా తనను, పార్లమెంట్ అభ్యర్థి అయినా రాజు ల యొక్క హస్తం గుర్తు పై మీ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అరుణా గోగుల మందా, డాక్టర్ టి. దామోదర్ రావు, సంగం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరు. ప్రసాద్, ఏ. ఎస్. పేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %ంఎ%. ఖాజా రంతుల్లా మరియు కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కావలిలో దుమ్మురేపిన కావ్య ప్రచారం.





### హోరెత్తిన ప్రజానీకం కావ్యాకు బ్రహ్మరథం పట్టిన కావలి ప్రజలు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం 4, 5, 6 వార్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గం అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రచారాన్ని అవార్డు ఇన్చార్జిలైన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ తో కలిసి ఆర్యవైశ్యులు వార్డు నాయకుల తోకలసి ప్రచారాన్ని నిర్వహించారు ఈ ప్రచారంలో భారీగా బాణసంచా కాల్చి ప్రారంభించారు. అధిక సంఖ్యలో అప్పటికే అక్కడికి చేరుకున్న జనం అక్కడ ఒక తిరు నాళ్ళ ల జరుగుతుందేమో అని ప్రజలకు ఊహించుకోవడం జరిగింది. ఆ ప్రదేశంఅలా నిండి ఉండడం విశేషం. కావలి ట్రంకు రోడ్డు కరూర్ వైశ్య బ్యాంకు పక్క నుండి బయలుదేరిన ప్రచారం ప్రజలు బ్రహ్మరథం పట్టారు అక్కడ నుంచి ప్రచారం సాగింది. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని మీరు నన్ను ఆశీర్వదించి నన్ను గెలిపించేందుకు మీరు సిద్ధంగా ఉన్నారని నమ్ముతున్నాను. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను మరియు ఎంపీ అభ్యర్థిగా సౌమ్యుడు, విద్యావంతుడు, పారిశ్రామికవేత్త అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి గెలిపించాలని వారు అభ్యర్థించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని అత్యధిక ఓట్లతో గెలిపించాలని వారిని కోరడం జరిగింది. అనంతరం కార్యకర్తలు ప్రతి గృహానికి వెళ్లి బ్యాలెట్ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. అక్కడ జనసాంద్ర మరియు అక్కడ ప్రచారం అక్కడ జరుగుతున్న ప్రచార హోరు చూసి కావలి నియోజక వర్గ ప్రజలు పెద్దవి విరిచారు. కావ్య కృష్ణారెడ్డి గెలుపు అత్యధిక మెజార్టీతో ఉంటుందని విశ్లేషకులు అంచనా వేయుచున్నారు. ఏది ఏమైనప్పటికీ జూన్ 4వ తేదీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తధ్యమని కావలి నియోజక వర్గం నుండి కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రమాణ స్వీకారం చేయడం తధ్యమని వారు తెలిపారు .అలాగే కావలి నియోజకవర్గం ఆర్యవైశ్యులు ఎన్నడూ లేని విధంగా ఈ ప్రచారంలో పాల్గొనడం, భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన ప్రజల్లో రావడం ఎంతో ఉత్సాహాన్నిచ్చిందని వారు తెలిపారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు భరత్ కుమార్ మాట్లాడుతూ ,కావలి నియోజకవర్గంలో కావ్య కృష్ణారెడ్డి గెలుపు కావలి అభివృద్ధి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు శరణం అనుకున్న..!

**-30 ఏళ్ల పాటు చంద్రశేఖర్ రెడ్డి తో అనుబంధం**
**-ఆస్తి విషయాల్లో మహిళపై దూషించడం తగదు**
**-100 కోట్లు నిరూపిస్తే నేనే స్వయంగా వారికి సగం ఇస్తా**
**- కన్న కూతురికి న్యాయం అడిగినందుకు ఇంత ప్రలోభ పెడతారా**
**- తెలుగుదేశం పార్టీ కోసం సాయి శక్తుల కృషి చేస్తా**



**మర్రిపాడు మేజర్ న్యూస్:** టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం స్థానిక నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేకపాటి కుటుంబ సభ్యులు చేసినటువంటి ప్రలోభాలకు స్వయంగా తానే ఆత్మకు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో గత 30 ఏళ్ల పాటుగా వాళ్ల సోదరులైన మేకపాటి రాజమోహన్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటలతో ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆస్తి విషయాల్లో కనీసం మహిళను కూడా చూడకుండా ఎంతో దూషించడం జరిగిందని ఆవేదన వ్యక్తపరిచారు. తమ వద్ద 100 కోట్లు ఆస్తి ఉందని అందుకే బహిష్కరించడం జరిగిందని ఎద్దేవా చేశారు. అలా నిరూపిస్తే ఆస్తిలో సగభాగం మీకే అప్పచెప్తామని కన్నీరు మున్నీరయ్యారు. మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో పరిచయమైన తనకి ఒక్కగానొక్క బిడ్డ కూతురు కోసం న్యాయం చేయమని అడిగితే ఇంత ప్రలోభ పెట్టడం సమంజసం కాదన్నారు. ఎంతో కాలంగా 1994 నుండి చంద్రశేఖర్ రెడ్డి తో తన అనుబంధం ఎంతగానో ఉందని చెప్పారు. కుటుంబ వ్యవహారంలో మొదట భార్యకు సంబంధించి తులసమ్మకు 65% ఇస్తామని చంద్రశేఖర్ రెడ్డి కి 35% ఇస్తామని చెప్పిన పెద్దలు ఈరోజుటి కూడా ఏమీ అనుకోలేదని తేలు చెప్పారు. ప్రత్యేకంగా మేకపాటి నివాసంలో అందరి అన్నదమ్ముల ముందు ఈ సమస్య జరిగినప్పటికీ అంగీకారం చేసిన ఫలితం లేదన్నారు. కంప సముద్రం గ్రామానికి చెందిన తాను చనిపోయి బెంగళూరుకు వెళుతుంటే క్రాస్ ఓటింగ్ అని చెప్పి ఐదు కోట్లు డబ్బులు తీసుకొస్తున్న అని చెప్పి అబద్దాల మాటకాలు మాట్లాడి వారి సోదరుడు రాజమోహన్ రెడ్డికే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున తాము వంతు కృషి చేస్తానని చెప్పారు. కుటుంబ నేపథమే కాకుండా చంద్రబాబు నాయుడు తమను గుర్తించి ప్రత్యేక పదమని అప్ప చెప్పినందుకు సాయి శక్తుల కృషి చేసి తమ వంతు బాధ్యులు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## పులివెందుల, పుంగనూరులో ఎన్నో ఎన్నికల్లో తిరిగా ఎన్నో పనులు చేశా.. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



**పొదలకూరు మేజర్ న్యూస్..**మండలంలోనే తోడేరు గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారంలో శనివారం పాల్గొన్నారు..కడప లో వైఎస్ వివేకానంద ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉంటే అక్కడ టీడీపీ తరుపున నేను చేశానన్నారు..తోడేరు కాకాణి సొంత గ్రామంలో ఇతర పార్టీ వాళ్లు ప్రచారం చేయకూడదని ఏమైనా చట్టం ఉందా అని ప్రశ్నించారు.. నేను వ్యవసాయ శాఖ మంత్రి గా ఉన్న సమయంలో తోడేరు కి కాండలేరు నుంచి నీళ్లు ఇచ్చానన్నారు.. ఇప్పుడు ఉన్న మంత్రి కాండలేరు ఎత్తిపోతల పథకం కి కోటి రూపాయలు కరెంట్ బిల్లులు కట్టలేక సాగు నీరు ఇవ్వలేదన్నారు..నేను 63 కోట్లు తో కాండలేరు లిఫ్ట్ ఇరిగేషన్ తెస్తే కాండలేరు ఎడమ కాలువకు కోటి రూపాయలు కరెంట్ బిల్లు కట్టలేని నువ్వు మంత్రిగా ఉండడం అవసరమా అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.ల

## ఘనంగా అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుకలు...



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని హరనాథపురం లోని వారి నివాసంలో శనివారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్ ను గజమాలతో సత్కరించారు. అనంతరం బానా సంచా కాల్చి కేక్ ను కట్ చేశారు. జిల్లా నలుమూలల నుంచి టీడీపీ, నాయకులు కార్యకర్తలు హాజరై అబ్దుల్ అజీజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జన సంద్రమైన పొదలకూరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి గెట్ సెంటర్ వరకు భారీ ఎత్తున ర్యాలీ

### ర్యాలీ విజయవంతం తో మరోసారి నిరూపితమైన వైఎస్సార్సీపీ బలం

### ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కాకాని గోవర్ధన్ రెడ్డి విజ్ఞప్తి



**పొదలకూరు మేజర్ న్యూస్..**కాకాని నినాదాలతో పొదలకూరు పట్టణం మారు మోగింది. శనివారం పొదలకూరు మెయిన్ రోడ్ జనసంద్రమైంది. వైఎస్ఆర్సిపి భారీ ర్యాలీలో పార్టీ జెండాలు రెపరెపలాడై కాకాని గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా జనం పోటెత్తారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పొదలకూరులో చివరిగా వైఎస్ఆర్సిపి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రచార రథం ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ఆర్టీసీ బస్టాండ్ నుంచి గెట్ సెంటర్ వరకు ర్యాలీ భారీగా సాగింది. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తో పొదలకూరు మెయిన్ రోడ్ కెక్కిరిసిపోయింది. పొదలకూరు మండలం నుంచి వైయస్సార్సిపి శ్రేణులు తండోప తండాలుగా తరలివచ్చారు. అధ్యంతం ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో కాకానీగోవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ర్యాలీ మొదలైన దగ్గర నుంచి జనం నుంచి బ్రహ్మాండమైన స్పందన కనిపించింది. రోడ్డు షో ర్యాలీకి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.దీంతో పొదలకూరులో పండగ వాతావరణం నెలకొంది. ఎండ తీవ్రత సైతం లెక్కచేయకుండా పొదలకూరులో కాకాని ఆధ్వర్యంలో నిర్వహించాన రోడ్డు షో ర్యాలీకి ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ పట్ల తమ అభిమానాన్ని చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే అత్యంత ప్రయోజనకరం





## -రోడ్‌షోలో అభ్యర్థి "చేవూరు"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సమాజంలో అన్ని వర్గాలకు గతంలో అత్యంత ప్రయోజనం కల్పించిన కాంగ్రెస్‌పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మరిన్ని ప్రయోజనాలు చేకూరగలవని పిసిసి ప్రధానకార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా శనివారం పట్టణంలో ఆయన రోడ్‌షో నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన రోడ్ నిర్వహించగా ప్రజలనుండి విశేషస్పందన లభించింది. కాంగ్రెస్ విజయం సాధిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా లభిస్తుందని, ఇంకా మ్యానిఫెస్టోలోని అంశాలను ఆయన ప్రజలకు వివరించి హస్తంగుర్తుపై ఎంపి అభ్యర్థి కొప్పోలు రాజుకు, ఎమ్మెల్యే అభ్యర్థి తనకు ఓట్లేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ, మహిళ,రైతు తదితర వర్గాలకు ఎంతో ప్రయోజకరమైన పథకాలు అమలుచేసిందని , ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి పాలనలో జరిగిందన్నారు. వైఎస్ఆర్ ముద్దుబిడ్డ వైఎస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ దినదినప్రవర్ధమానమవుతుందని, అశేషప్రజాదరణ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరులో తనను అందరూ ఆదరించి, ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానని శ్రీధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అఖిలభారతకాంగ్రెస్ పరిశీలకురాలు డాక్టర్ అరుణ గోగులమండా, పిసిసి కార్యదర్శి డాక్టర్ టి.దామోదరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నం నాగరాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్లు నిండిన బి సి లకు పెన్షన్లు.

**-కులవృత్తుల ఆధారంగా వారికి రుణాలు.**

**-బి. సి.ల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు.**

**- సి లకు 1,50,000 కోట్లు నిధులు**

**-మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇచ్చే మొత్తాన్ని పెంచుతాం.**

**-వెనుకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత.**

**-నారాయణ కి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి.**

**- డాక్టర్ సింధూర నారాయణ.**

**-టిడిపి ప్రభుత్వం రాగానే వికలాంగులకు, స్వర్ణకారులకు, ఆర్థిక చేయూత, రానున్నది టిడిపి ప్రభుత్వమే... మీ ఓటును సైకిల్ గుర్తుకు వేసి సద్వినియోగం చేసుకోండి**

**-మాజీ మంత్రి నారాయణ కుమార్తె సింధు**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించుకుందామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు నగర అభ్యర్థి నారాయణ కుమార్తె పొంగురు సింధూర పేర్కొన్నారు.మంగళవారం నగరంలోని స్థానిక 3వ డివిజన్ ప్రశాంతి నగర్,మైపాడు రోడ్డు,ప్రాంతంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింధూర మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బి సి లకు పెద్దపీట వేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.వారి సంక్షేమం కోసం రక్షణ నిధి 1,50,000,కోట్లు(బి సి సబ్ ప్లానింగ్ )నిధులు మంజూరు చేస్తామన్నారు.స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్,మత్స్యకారులకు వేట లేని సమయంలో20వేలు సహాయం,నాయి బ్రాహ్మణులకు,దోభి ఘాట్ల నిర్మాణం ,నెల్లూరు పట్టణాన్ని స్మార్ట్‌సిటీ గా చేయడం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.ఇంకా ఆమె మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారనీ,ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రతి రోడ్డు గుంటలమయంగా వుండి వర్షాలు వస్తే ఎన్నో ఇబ్బందులు పడ్తుండేవారని ఆమె తెలిపారు.గత ఎన్నికల్లో నా తండ్రి నారాయణ ఈ ప్రాంతంలో తిరిగినప్పుడు వీరి కష్టాలను స్వయంగా చూసి ఇక్కడ సిమెంట్ రోడ్లు,సైడ్,కాలువలు,అండర్గ్రౌండ్ డ్రైనేజీ వేయించారని ప్రజలు చెబుతుంటే నాకెంతో ఆనందంగా ఉందన్నారు.అలాగే తాను ఈ ప్రాంతానికి వస్తే ఐదేళ్ల తర్వాత వారి ఆడపడుచు వారింటికి వస్తున్నదన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నాకు ఘన స్వాగతం పలుకుతుండటం ఈ ప్రాంతానికి నాన్న చేసిన అభివృద్దే నిదర్శనమన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే మేనిఫెస్టో లో చెప్పిన విధంగా అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తారని ఆమె భరోసా ఇచ్చారు.అధికారం చేపట్టకు ముందు వైసీపీ నాయకులు అనేక హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన అనంతరం వారినిపట్టించుకోవడం మానేశారన్నారు.అందువల్లే ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని.. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆమె స్పష్టం చేశారు. నిబంధనలతో పని లేకుండా సామాజిక పింఛన్లు అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరికీ అందగలవని,ఒక్క నెల ఓపిక పడితే మన ప్రభుత్వంలో అన్ని సమస్యలు తీరిపోతాయని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకురాలు ,మాజీ కార్పొరేటర్ పొత్తూరి శైలజ,స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. చివరగా ఆమె నారాయణ కి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

## సుపరిపాలన'ఇండియా'కూటమితోనే..!

**-సీపీఐజిల్లా కార్యదర్శి దామ అంకయ్య.**




**నెల్లూరు (మేజర్ న్యూస్)** సుపరిపాలన'ఇండియా' కూటమితోనే సాధ్యమని భారత కమ్యూనిస్టు పార్టీజిల్లా కార్యదర్శి దామా అంకయ్యచెప్పారు. 'ఇండియా' కూటమి తరపున నెల్లూరు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న కొప్పులరాజును గెలిపించాలని, అదేవిధంగా జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు నెల్లూరు నగరం నుంచి సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ ను మిగతా ఏడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ నెల్లూరు జిల్లా సమితి పిలుపునిస్తోంది అని ఆయన తెలియజేశారు శనివారం నెల్లూరులోని రామకోటయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అంతిమంగా రేపు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలింగ్కు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవాలని మనం వేసే ఓటే మన దేశం భవిష్యత్తు పైన ఆధారపడి ఉంటుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఓటుని దొంగ ఓట్లు కాకుండా రాజ్యాంగ ప్రకారం మనకు ఇచ్చిన హక్కు మనం ఉపయోగించుకుంటూ ఓటు వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉన్నదని, అదేవిధంగా ఈ ఎన్నికల్లో అధికార పార్టీపోలీసుయంత్రాంగాన్నిఅడ్డంపెట్టుకునిప్రతిపక్షపార్టీనేతలను,కార్యకర్తల నుఇబ్బందులకుగురిచేస్తుందని,అందుకేప్రజల్లోతిరుగుబాటుప్రారంభమైంద న్నారు. జరిగిన ఉద్యోగుల పోలింగ్ లోవైసీపీప్రభుత్వ పరిస్థితితే టతెల్లమవుతోందన్నారు.వైసీపీని ఇంటికిపంపడాని కిప్రజలుసిద్ధమయ్యారని అన్నారుమరో పక్క బీజేపీకి అండగాఉన్న తెలుగుదేశం పార్టీని ఓడించాలని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఏర్పడిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లు నిర్ణయానికి వచ్చారన్నారు. అందుకేఇండియాకూటమిఅధికారం లోకిరావడానికి సిద్ధయవుతోందన్నారు. ఈ ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి ఓడిపోవడం తథ్యమని తెలియజేశారు. అలాగే జగన్ పార్టీ ఓడి పోవడం కూడా తథ్యమన్నారు. అధికారంలోకి రాబోయేది ఇండియా కూటమేనని, ప్రజలందరూ ఇండియా కూటమికి అండగా నిలవాలని సీపీఐ తరపున అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానువాజ్ ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ద్రోహి జగన్ రెడ్డి..!

**బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఒట్టూరు సంపత్ రాజు.**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** మే 13 జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి ఎట్టి పరిస్థితుల్లో మద్దతు ఇవ్వద్దని ప్రతి ఒక్కరు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని రాష్ట్ర బీసీ సంఘం నాయకులు ఒట్టూరు సంపుత యాదవ్ తెలియజేశారు. శనివారం నగరంలోని రాదే గెస్ట్ ఇన్ హెటల్లో ఆయన విలేకరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి బీసీల ద్రోహిని, వైసిపి ఐదేళ్ల పాలనలో 1200 మంది బీసీలు హత్య గురయ్యారని,బీసీల పాలిట శాపంగా మారిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని ఎట్టి పరిస్థితిలో వైసిపికి ఓటు వేయొద్దని ఆయన కోరారు. అదేవిధంగా గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో బీసీలు, మైనార్టీలు,ఎస్సీలు, ఎస్టీల కోసం అమల్లో ఉన్న పథకాలను మొత్తం తీసివేసి తీరని ద్రోహం చేశారని, ఏం మంచి చేశారని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయాలని ప్రశ్నించారు, నెల్లూరు సిటీలో అభివృద్ధిని పరుగులు పెట్టించిన పొంగూరు నారాయణ పై జగన్మోహన్ రెడ్డి పోటీ చేసిన గెలవలేరని, నెల్లూరు ప్రజలు నారాయణ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ప్రజాసేవకు అంకితమైన వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డిని పార్లమెంట్ సభ్యులుగా గెలిపించుకోవాలని నెల్లూరు జిల్లా ప్రజలందరూ ఎన్డీఏ కూటమికి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో నేతలు పెరుమాళ్ళ పద్మజా యాదవ్, అన్నంగి రమణయ్య, బొమ్మి నాగ కిషోర్, నాగేంద్ర , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొత్తం ఓటర్లు 20,61,822 మంది

**- మే 13న జరగనున్న పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి**

**- 20వేల మంది సిబ్బందితో పోలింగ్ ప్రక్రియ**

**- 2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌కు ఏర్పాట్లు**

**సి-విజిల్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** 2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలో ప్రధానఘట్టమైన మే 13న నిర్వహించే పోలింగ్‌కు జిల్లాలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో మే 13వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఇందుకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలు, వెంకటగిరి నియోజకవర్గంలోని మూడు మండలాలు కలిపి మొత్తం 20,61,822 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 10,08,792, మహిళలు 10,52,819 మంది, థర్డ్ జండర్ 211 మందిగా నమోద్కై ఉన్నారన్నారు. పోలింగ్ విధులకు 2327 మంది పివోలు, 2327 మంది ఎపివోలు, ఇతర పోలింగ్ అధికారులు 9308, సెక్టారు అధికారులు 301, మైక్రో అబ్జర్వర్లు 424 మంది మొత్తం 14687 మంది, రిజర్వులో 2823మంది కేటాయించినట్లు చెప్పారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా ఎన్నికల విధుల్లో సుమారు 20వేల మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు చెప్పారు. పోలింగ్ విధులకు సిబ్బందిని తీసుకెళ్లేందుకు 638 వాహనాలను వినియోగిస్తున్నామని, సెక్టోరల్ అధికారుల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన రూట్‌మ్యాప్ మేరకే ఈ వాహనాలు రాకపోకలు సాగిస్తాయని కలెక్టరు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించి జిల్లావ్యాప్తంగా 1624 మంది 85 సంవత్సరాలు పైబడిన, వికలాంగులు ఇంటి వద్ద ఓటు వినియోగించుకున్నారని, ఎన్నికల విధుల్లో వున్న 24047 మంది పోస్టల్ బ్యాలెటు ఓటు వినియోగించుకోగా, 255మంది ఎసెన్షియల్ సర్వీసు ఉద్యోగులు ఓటు వినియోగించుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా 98.1శాతం ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామన్నారు. 75శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటుచేశామని, 450 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత ఓటింగ్‌కు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.

### 48 గంటల సైలెంట్ పిరియడ్

ప్రజాప్రాతినిథ్య చట్టం 126 సెక్షన్ ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు అంటే మే 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు సైలెంట్ పిరియడ్ అని, ఈ సమయంలో ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటించాలని కలెక్టరు చెప్పారు. లౌడుస్పీకర్లు, వాహనాలతో ప్రచారాలు చేయకూడదన్నారు. జిల్లాలోని అన్ని హెటళ్లు, కల్యాణ మండపాలను తనిఖీలు చేపడ్తామమని, జిల్లాలో ఓటరు కాని బయట ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రతిఒక్కరూ జిల్లాను విడిచి వెళ్లాలని, ఈ మేరకు రాజకీయ పార్టీల అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు. మద్యం విక్రయించరాదని, బార్లు, రిటైల్ దుకాణాలు మూసినట్లు చెప్పారు. 144 సెక్షన్ అమలులో వుంటుందని, గుంపులుగా జనం ఉండకూడదన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన బల్క్ ఎస్ఎంఎస్‌లు నిషేధమన్నారు. మీడియాలో ఎటువంటి ప్రకటనలకు అనుమతులు లేవని, ప్రింట్ మీడియాలో మాత్రం ఎంసిఎంసి అనుమతులు పొందిన ప్రకటనలు ఇవ్వవచ్చున్నారు.

### సి-విజిల్ యాప్‌తో తక్షణమే ఫిర్యాదులకు పరిష్కారం

ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదునైనా సి%-%విజిల్ ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేస్తే వెంటనే పరిష్కరించేలా తగిన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టరు చెప్పారు. 24 గంటలు ఈ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, ఈ యాప్‌లో చేసిన ఫిర్యాదుకు లైవ్ కెమెరాతో బృందాలు సంఘటనా ప్రాంతానికి చేరుకుంటాయని, వీడియో రికార్డు అవుతుందని, అన్ని ఆధారాలతో పక్కాగా పరిష్కారమార్గం చూపేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ చెప్పారు.

### 85శాతం ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం

2019 ఎన్నికల్లో జిల్లాలో 79శాతం ఓటింగ్ నమోద్కైందని, ఈసారి 85శాతం ఓటింగ్ నమోదయ్యేలా ఓటరు చైతన్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టామన్నారు. ప్రచార వాహనాల్లోని ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ఓటరు అవగాహన సందేశాలు, మూడుకంటే ఎక్కువ పోలింగ్ బూత్‌లు ఉన్న చోట ఓటరు అసిస్టెంట్ బూత్‌ల ఏర్పాటు, జిల్లాలో మహిళల కోసం ప్రత్యేకంగా 8 పింక్ పోలింగ్ కేంద్రాలు, 2 యూత్ మోడల్ కేంద్రాలు, 2 దివ్యాంగ ఉద్యోగులతో నడిచే పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి ఓటింగ్ శాతం పెరిగేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

### 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కుకు అవకాశం

భారత ఎన్నికల సంఘం ఇచ్చిన ఎపిక్ కార్డుతో పాటు ఆధార్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్, పింఛన్ ధ్రువపత్రం, సర్వీసు ఐడెండిటి కార్డు మొదలైన 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కును వినియోగించుకునే వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈమేరకు ప్రతిఒక్కరూ గుర్తింపు కార్డు తీసుకొచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని ప్రశాంతవాతావరణంలో స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని, అభ్యర్థులందరూ కూడా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

### జిల్లాలో ముమ్మరంగా తనిఖీలు

### రూ.5.53 కోట్లు విలువైన సీజర్లు

### 144 సెక్షను అమలు

### ఎస్పీ ఆరీఫ్ హఫీజ్

జిల్లాలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టిన పలు తనిఖీల్లో ఇప్పటివరకు రూ.2.57 కోట్లు నగదు సీజ్ చేసినట్లు చెప్పారు. రూ.1.77 కోట్ల మద్యం, 1.77 లక్షల విలువైన ఉచితాలు, రూ.88.62 లక్షల విలువైన బంగారు, ఇతర లోహాలను మొత్తం రూ.5.53 కోట్లు విలువైన సీజర్లు చేసినట్లు ఎస్పీ వివరించారు. జిల్లాలో పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తూ ప్రజలందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సమాచారపౌరసంబంధాల అధికారి కె సదారావు, డిపిఆర్‌వో టి మోహన్‌రాజు, సమాచారశాఖ ఇంజనీర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆశీర్వదిస్తున్నారన్నారు-ఖలీల్ అహ్మద్.

**నెల్లూరు పొలిటికల్ న్యూస్:** నెల్లూరు నగరంలోని 43వ డివిజన్ దాడివారివీధి, కుమ్మరి వీధి, కంతర్షవలి దర్గా వీధి, అప్పడాలవీధి,తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్‌అహ్మద్ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆశీర్వదిస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్‌సిపిని బలపరచి మీ బిడ్డగా నన్ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మీరా మొహిద్దీన్, వై.ఎస్.ఆర్.సి.పి.నాయకులు అతహర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

